IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)
An International Open Access, Peer-reviewed, Refereed Journal

# అలంకార గ్రంధాలు - ఒక పరిశీలన

**డా॥ఆర్. కుసుమ కుమారి,**
ఎం.ఎ; ఎం.ఫిల్; పిహెచ్.డి; డి.లిట్ (గోల్డ్ మేడలిస్ట్)
తెలుగు సహాయ ఆచార్యులు (HOD),
డా॥వి.యస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ & పి.జి. కళాశాల
విశాఖపట్నం, చరవాణి: 9963625639.

**పరిచయం :** కావ్యానుశీలనం చేసే శాస్త్ర గ్రంథాలను కావ్యశాస్త్రాలని, సాహిత్యశాస్త్రాలని అంటారు.వీటికి అలంకార శాస్త్రాలని చాలా ప్రచారంలో ఉన్న పేరు. వీటిలో కావ్య సంబంధమైన చర్చలు ఉంటాయి. కాబట్టి వీటిని దివ్య విమర్శనా గ్రంధాలను కూడా అనవచ్చును. ఇంకా వీటిల్లో లక్షణాలు మరియు లక్ష్య భూతంగా కావ్యాల సమీక్షలు ఉండటం చేత వీటిని లక్షణ గ్రంధాలను కూడా అంటారు.

అయితే కావ్యాల సాధుత్వ సాధుత్వాలను నిర్ణయించటానికి పెడమార్గాన్ని పెట్టే కవిత్వాన్ని సంరక్షించడానికి విమర్శన లక్షణ రూపాలైన కావ్య శాస్త్రాలు ఉదయించాయి. వీటిలో కవిత్వ దోషాదులు, కవిత గుణాలంకార రసాదులు, కవి ప్రతిభాదులు చర్చించబడి ప్రాచీన కాలంలో కావ్య విమర్శలు జరగలేదని లోటును ఈ అలంకార శాస్త్ర గ్రంధాలు తీరుస్తున్నాయి.

**లక్షణాలు :** అతి ప్రాచీనమైన కాలంలోనే అలంకార శాస్త్ర గ్రంధాలు రచించబడ్డాయి. అయితే అలంకార శాస్త్రాల వల్లనే వేద సాహిత్యం అర్థమవుతుందని ప్రసిద్ధి అలంకారికుడు రాజశేఖరుని అభిప్రాయం. అలంకార శాస్త్రాల్లో ప్రధానంగా చర్చించబడే అంశాలు కవ్యనాటిక లక్షణాలు, కావ్య సిద్ధాంతాలు, కావ్య భేదాలు, నాయకా నాయక లక్షణాలు, రసవి ప్రముఖ అలంకారికుల గ్రంథంలోని విషయాలను చూద్దాం.రుపణం, కావ్య గుణ దోషాలు, శబ్ద శక్తులు అలంకారాదులు మొదలైనవి.

**భరతుని నాట్య శాస్త్రం:** అలంకార శాస్త్ర గ్రంధాల్లో మొదటిది భరతుని నాట్య శాస్త్రమే. ఇదొక బృహద్గ్రంథం. ఇందులో సూత్ర,భాష,కారికలు - ఈ మూడు రూపాల్లో ఉంది. దీనిలో 600 శ్లోకాలు ఉన్నాయి. అన్ని శ్లోకాలే కాక అక్కడక్కడ గద్యం కూడా ఉంది. దీనిలో నాటుకో ఉత్పత్తి, నాటక బేధాలు వాటి లక్షణాలు, నృత్యం, అభినయ, విధానాలు, నాటకాలల్లోని భాష, సంవాద స్వరూపం, ఇతివృత్త విధానం, గాయ నవాదనలు, నాయక నాయక లక్షణాలు, రసనిష్పత్తి, రసస్వరూపం, ప్రేక్షకులు, నాట్య శాలల నిర్మాణ పద్ధతులు, రంగస్థలం, రంగాలంకరణలు మొదలైనవి చర్చించబడ్డాయి. తర్వాత రచించబడ్డా అలంకార శాస్త్ర గ్రంధాలకు ఇది ఉపజీవ్య గ్రంథంగా ఏర్పడింది. నాట్య కళ విజ్ఞానమంత చెప్పబడిన ఈ గ్రంథం నాట్యవేదం అని కూడా పిలవబడుతుంది. ఈనాటి వేదాన్ని రచించిన భక్తుడు మునిస్థానాన్ని పొందటంలో ఏమీ ఆశ్చర్యం లేదు. భరతుని నాట్య శాస్త్రమే పండిత జనాదరణ పొంది అధిక ప్రచారంలో ఉండి మిగిలింది. ఆయా కాలంలో ప్రక్షిప్తాలను తనలో నేర్చుకుంటూ నశించకుండా నిలిచింది. అందుకే భరతుని నాట్య శాస్త్రం నాట్య కళా సంబంధమైన విజ్ఞాన సర్వస్వం వంటిది.

**భామహుడు-కావ్యాలంకారం:** భామహుని అలంకార శాస్త్ర గ్రంథం "కావ్యాలంకారం" ఇప్పుడు లభ్యమయ్యే అలంకార శాస్త్ర గ్రంథాల్లో నాట్య శాస్త్రం తర్వాత కావ్యాలంకరమే మొదటిది. మరియు శ్రవ్యకావ్య స్వరూప లక్షణాలను చర్చించే కావ్య శాస్త్ర గ్రంథాల్లో ఇది పప్రథమమైనది. శ్రవ్య కావ్య వివేచన మనకు కావ్యాలంకారంలోనే మొట్టమొదటిగా కనిపిస్తుంది.

భామహుని కావ్య శాస్త్రంలో ఆరు పరిచ్ఛేదాలున్నాయి ఉన్నాయి. భామహూడు దీన్ని కారికల రూపంలో రచించాడు. ప్రథమ పరిచ్ఛేదం లో కావ్య ప్రయోజనాలు, కావ్య హేతువులు, కావ్య లక్షణాలు, కావ్య భేదాలు గూర్చి చెప్పబడింది. దివ్య పరిచ్ఛేదంలో గుణ అలంకారాలు వివరించబడ్డాయి. చతుర్ధ పరిచ్ఛేదం లో గత పరిచ్ఛేదం లోని అలంకారాల్లో మిగిలినవి వివరించబడ్డాయి. చతుర్ధ పరిచ్ఛేదం లో తర్క శాస్త్రం ఆధారంగా షష్ఠపరిచ్ఛేదంలో వ్యాకరణం ఆధారంగా దోషాలు వివరించబడ్డాయి. అలంకారాలను దోషాలను గూర్చి భామహుడు ఎక్కువగా వివరించడం చేత అతని దృష్టిలో కావ్య దోషాలు పరిహరిస్తూ శుభశుద్ధి కలిగి అలంకారాయుక్తమై ఉండాలని తెలుస్తుంది. దీనిలో మొత్తం 400 కారికలు ఉన్నాయి. ఉదాహరణ శ్లోకాలు చాలావరకు భామహుడే స్వయంగా రచించాడు.

భామహుడు దృష్టిలో శబ్దార్థాలే కావ్యం. అందులో వైచిత్రి , వక్రోక్తితో కూడిన అర్ధసంయోజనం కావ్యానికి అవసరమని అతను తలంచాడు. అందుకే వక్రోక్తి మూలతత్వంగా కలిగిన అలంకారాలు కావ్యానికి అవసరమని అతడు గుర్తించాడు. అంతేకాదు కావ్యం దోష రహితంగా గుణ సహితంగా ఉండాలని అతని అభిప్రాయం. రసాన్ని భామహుడు రసవదలంకారంగా గుర్తించి వివరించాడు. దీన్నిబట్టి అలంకారమే కావ్యానికి ప్రధానమని దృశ్య కావ్యం వలె శ్రావ్య కావడానికి రసప్రధానం కాదని అతని అభిప్రాయం అయినట్లు తెలుస్తుంది. రాముడు 36 అర్ధాలంకారాలను రెండు శబ్దాలంకారాలను వివరించాడు. ప్రసాద మాధుర్య ఓజో గుణాలను పేర్కొని బామహుడు ప్రసాద్ మాధుర్య గుణాలను శ్రేష్ఠమైనవిగా అంగీకరించాడు.

**దండి- కావ్యదర్శం:** దండి అలంకార శాస్త్ర గ్రంథం పేరు కావ్యదర్శం. కావ్య దర్శని కి అలంకార శాస్త్ర గ్రంధాలలో విశేష స్థానం ఉన్నది. అగ్ని, పురాణం, కావేలంకారాల తర్వాత కావ్యదర్శిని లభ్యమయ్యే అలంకార శాస్త్ర గ్రంథం. కార్యదర్శం 3 పరిచ్ఛేదలు ఉన్నవి. ప్రథమ పరిచ్ఛేదంలో కావ్య పరిభాష, కావ్య భేదాలు, మహాకావ్య లక్షణాలు, గద్య కావ్య భేదాలు వివరించబడ్డాయి. ద్వితీయ పరిచ్ఛేదం లో 35 పెద్దలంకారాలు సోదాహరణంగా వివరించబడ్డాయి. తృతీయ పరిచ్ఛేదం లో యమక బేధాలు చిత్ర బంధాలు వివరించబడ్డాయి. తర్వాత విస్తరంగా దోషనిరుపణన జరిగింది. కార్య దర్శంలో మొత్తం 360 శ్లోకాలు ఉన్నాయి. దండి విశేషంగా అలంకార గుణ రీతులు వివేచన చేసి ఉన్నాడు. దండి దోష నిరూపంలో విస్తరంగా చేసి కవిత గుణాల ప్రాధాన్యాన్ని ఎత్తి చూపాడు. అందుచేత అతడు గుణ సిద్ధాంత వాది అని కొందరు విశ్వసించారు. అలంకార వివేచనను కూడా దండి చాలా వివరంగా చేశాడు. మొత్తం మీద దండి గుణాలంకారవాది అని చెప్పవచ్చును. దండి రసాన్ని అలంకారంగానే అంగీకరించాడు. శ్రవ్యకావ్యంలో ఉక్తివైచిత్రికి, గుణాలకు ప్రాధాన్యమని, వాటి చేత అది పరసియం అవుతుందని దండి అభిప్రాయం. కానీ దోష రహితత్వం కూడా చాలా ముఖ్యమని గ్రహించి దండిభామహుని వలెనే దోష నిరూపణకు ప్రాధాన్యమిచ్చాడు. కావ్యాన్ని దండి ఒక వ్యక్తిగా దర్శించాడు. శబ్దార్థాలు అతని దృష్టిలో కావ్యశరీరం, అలంకారాలు అలంకారాలు, గుణాలు గుణాలు తర్వాత అలంకారికులు ఈ కావ్య శరీర కల్పనను అంగీకరించి కావ్య ప్రధాన తత్త్వాన్ని కావ్య శరీరానికి ఆత్మగా గుర్తించి తదన్వేషణకు పూనుకున్నారు.

**రుద్రభట్టు-శృంగారతిలకం:** శృంగారతిలకంలో నాయికా, నాయకుల భేదాలు, రసాలంకార నిరూపణలు చేయబడినవి. దీనిలో మూడు పరిచ్ఛేదాలున్నాయి. దీనిలో శృంగార, కరుణ, వీర అద్భుత, శాంత, హాస్యాది నవ రసాల వివరణ ఉంది. నాట్యశాస్త్రంలో రూపక సంబంధి రసవివేచన చేయబడింది. రుద్రభట్టు కావ్యసంబంధ రసవివేచన- చేశాడు. ఇతడు విశేషంగా శృంగార రసాన్ని వివరించాడు. శృంగార రసాన్ని నాయక రసంగా ఇతడు అంగీకరించాడు. రసవిహీనమైన వాణి నీరసమైందని రుద్రభట్టు అభిప్రాయం.

**ఆనందవర్ధనుడు"ధ్వన్యాలోకం:** ఆనందవర్ధనుని 'ధ్వన్యాలోకం'కు "కావ్యాలోకం" అని కూడా పేరు. ధ్వన్యాలోకం ప్రౌఢమైన మౌలిక గ్రంథం కావ్యశాస్త్రంలో ఒక కొత్త మలుపును తెచ్చిన గ్రంథం యుగప్రవర్తకమైన గ్రంథమే అని చెప్పవచ్చును. దీనిలో 129 కారికలున్నాయి. వీటికి ధ్వని కారికలని పేరు. ఈ కారికలకు వ్రాయబడిన వృత్తి పేరు ధ్వన్యాలోకం. ఈ ధ్వన్యాలోకానికి 150 సంవత్సరాల తర్వాత అభినవ గుప్తుడు లోచమనే వ్యాఖ్యానాన్ని వ్రాశాడు.

పూర్వ విద్వాంసులు కావ్యాత్మధ్వని అని పేర్కొన్నారు. కొందరు దానిని కాదంటారు. కొందరు దాన్ని లక్షణాంతర్గతమని అంటారు. కొందరు వాచమగోచరమని అంటారు. సహృదయుల ప్రీతికై నేను దాని తత్త్వాన్ని నిరూపిస్తాను అని చెప్పటం చేత కావ్యాత్మ ధ్వని అని ఆనందవర్ధనుని కన్న పూర్వమే స్థాపించబడిందని, దానితో అంగీకరించని పండితులుండరని తెలుస్తుంది. ఆనందవర్ధనుడు ధ్వని ఉపస్థితిని, స్వరూప స్వభావ భేదాలను సంపూర్ణంగా వివరించి ధ్వని సిద్ధాంతాన్ని సర్వమాన్యంగా చేసి ధ్వని సిద్ధాంత స్థాపకుడనే పేరు గడించి ఉంటాడని ఆధునిక విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

**రాజానక కుంతకుడు - వక్రోక్తి జీవితం:** ఆనందవర్ధనుడు రాసిన ధ్వని సిద్ధాంతానికి ప్రతిగా కుంతకుడు వక్రోక్తి సిద్ధాంతాన్ని స్థాపించాడు. అతని కృతి పేరే "వక్రోక్తి జీవితమ్" అన్నాడు. కుంతకుడు ఆరు విధాలైన వక్రోక్తులను వివరించాడు. 1) వర్ణ విన్యాస వక్రత, 2) పద పూర్వార్ధ వక్రత, 31 పదవరార్ధ వక్రత, 4) వాక్య చక్రత, 5) ప్రకరణ వక్రత, 6) ప్రబంధ వక్రత, తిరిగి వీటిలోను విభేదాలను కుంతకుడు వివరించి ఉన్నాడు. కుంతకుడు వక్రోక్తి సిద్ధాంతం అంతర్గతంగా కావ్య స్వరూపం, కావ్య ప్రయోజనాలు, భావ్య హేతువులు, కావ్య రీతులను గూర్చి చర్చించి ఉన్నాడు. పూర్వాచార్యులు పేర్కొన్న వైదర్భి, గౌరి, పాంచాలీ రీతులను దేశపరంగా పిలవటానికి. అంగీకరించక వాటిని సుకుమార, విచిత్ర, మధ్యమ మార్గాలుగా పేర్కొన్నాడు. ' రీతి'ని ఇతడు 'మార్గం' గా పేర్కొన్నాడు. రాళిదాసాదులు సుకుమార మార్గానికి, బాణ ధనభూతులు విచిత్ర మార్గానికి, మాతృగుప్తమయూర రాజాదులు మధ్యమ మార్గానికి చెందిన కవులని కుంతకుడు వివరించాడు. ప్రతి కవి శైలి భిన్న మార్గంలో నడుస్తుందని, కవి వ్యక్తిత్వం అతని శైలిలో ప్రతిబింభిస్తుందని కుంతకుని అభిప్రాయం.

**మహిమభట్టు-వ్యక్తివివేకం:** ధ్వని సిద్ధాంతంతో సంతృప్తి చెందక, దానితో అంగీకరించక కొత్త సిద్ధాంతాన్ని స్థాపించిన వారిలో మహిమభట్టు ఒకడు, ఇతని గ్రంథం "వ్యక్తి వివేకం". వ్యక్తి వివేకం మహిమభట్టు ధ్వని సిద్ధాంతాన్ని ఖంధించాడు. ధ్వని అనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని, అది అనుమానాంతర్గమే అని దాన్ని కావ్య సిద్ధాంతంగా వేరే ప్రతిపాదించే అవసరం లేదని మహిమభట్టుమతం. ఇతని మతాన్ని అనుమితివాదమంటారు. 'వ్యక్తి వివేకం' మూడు బంధాలున్నవి. మొదటి ఖండంలో ధ్వని లక్షణాన్ని చెప్పి అది అనుమానంలో అంతర్భవించినట్లుగా వివరింపబడింది. రెండవ ఖండంలో అనౌచిత్యాన్ని కావ్యదోషంగా గ్రహించి అనౌచిత్యం రూపం వివరింపబడింది. మూడవ ఖండంలో తిరిగి ధ్వని అనుమానంలో ఎట్లా అంతర్భవిస్తుందో తర్కపూర్ణంగా చెప్పబడింది.

**ధనంజయుడు-దశరూపకం:** ధనంజయుని కృతి దశరూపకం. ఇది నాట్యశాస్త్ర మీద ఆధారితమైన రచన. నాటక లక్షణాలకు ఇది ప్రామాణికమైన గ్రంథం. దశ రూపకంలో నాలుగు ప్రకాశాలున్నాయి. 300 కారికలున్నాయి. దీనిలో రూపక భేదాలు, తల్లక్షణాలు, నాయికానాయక భేదాలు, భాషా ప్రయోగంలో నియమాలు, అభినయ - భేదాలు, వృత్తులు, రసపోషణ, రస నిష్పత్తి, రస భేదాలు వివరింపబడినవి. దశ రూపకానికి ధనికుడు 'అవలోక' మనే వ్యాఖ్య వ్రాశాడు. ధనికుడు ధనుంజయుని సోదరుడని ప్రతీతి. దృశ్యకావ్య లక్షణాల విషయంలో దశరూపకమే ప్రామాణిక గ్రంథమైంది. దశరూపకం సులభ పద్ధతిలో నాటక లక్షణాలను వివరిస్తున్నది. కాబట్టి దశరూపకమే ఎక్కువ అందుబాటులో ఉండి ప్రామాణికంగా నిలిచింది.

**క్షేమేంద్రుడు ఔచిత్య విచార చర్చ:** క్షేమేంద్రుడు అభినవగుప్తుని శిష్యుడు, కవి పండితుడు, అలంకారికుడు. క్షేమేంద్రుడు వివిధ విషయాల మీద 33 గ్రంథాలవరకు వ్రాశాడు. కవి కంఠాభరణం, ఔచిత్య విచారచర్చ, ఇతని రెండు అలంకార కృతులు. ఔచిత్య విచార చర్చలో క్షేమేంద్రుడు ఔచిత్య ప్రాధాన్యాన్ని

ప్రతిపాదించాడు. అనౌచిత్యం కన్న రసభంగకారణం లేదని, ఔచిత్య ప్రాధానాదులు గుర్తించి ఉన్నారు. దాన్ని తీసుకొని క్షేమేంద్రుడు ఔచిత్యాన్ని ఒక కావ్య సిద్ధాంతంగా నిలబెట్టాడు. శబ్ద, అర్థ, గుణ, అలంకార రససంబంధమైన ఔచిత్యాలను సోదాహరణకంగా అతడు వివరించాడు. అనౌచిత్యదోషాలను చూపేటప్పుడు అతడు ప్రసిద్ధ కవుల కావ్యాల నుంచి కూడా నిర్భయంగా ఎత్తి చూపాడు. ధ్వని సిద్ధాంత ప్రభావం క్షేమేంద్రుని మీద చాలా ఉన్నది. ఔచిత్యం ఒక కావ్య సిద్ధాంత రూపాన్ని ధరించదని విమర్శకుల అభిప్రాయం. విభిన్నతత్త్వాల మిశ్రణాన్ని మనం ఔచిత్య సిద్ధాంతంలో చూడవచ్చును. ఇది ఒక స్వతంత్రమైన సిద్ధాంతం కంటే ఒక అత్యావశ్యక కావ్యతత్వంగా గ్రహించాలి. ఎందుకంటే ఇది ధ్వనిలోనే చివరకు అంతర్భవిస్తుంది.

**మమ్మటుడు - కావ్య ప్రకాశం:** సాహిత్యశాస్త్ర రంగంలో మమ్మటుని కావ్య ప్రకాశానికి ప్రత్యేక స్థానముంది. కావ్య ప్రకాశం పది 1. ఉల్లాసాలుగా విభజించబడింది. 140 కారికలున్నాయి. తొమ్మిదవ ఉల్లాసంలో శబ్దాలంకారాలు, పదవ ఉల్లాసంలో అర్థాలంకారాలు వివరింపబడినవి. మొదటి ఉల్లాసంలో కావ్య ప్రయోజనాలు, హేతువులు, భేదాలు, కావ్యస్వరూపం వివరించబడింది. రెండవ ఉల్లాసంలో శబ్దార్థ స్వరూప నిర్ణయం, శాబ్దివ్యంజనను గూర్చి చెప్పబడింది. మూడవ ఉల్లాసంలో అర్థవ్యంజన నిరూపించబడింది. నాల్గవ ఉల్లాసంలో రసాదిధ్వని విచారం చేయబడింది. ఐదవ ఉల్లాసంలో వ్యంజనాశక్తి ప్రతిష్ఠాపింపబడింది. ఆరవ ఉల్లాసంలో చిత్ర కావ్య నిరూపణ చేయబడింది. మమ్మటుడు 'తదదోషౌ శబ్దార్థౌ సగుణావనలంకృతీ పునఃక్వాపి' అని నిర్వచించాడు. దండి వలెనే ఇతడు కావ్యం దోషరహితంగా ఉండాలని, గుణ సహితంగా ఉండాలని చెప్పాడు. అందుకే దోషాలను అతడు విశదంగా వివరించి ఉన్నాడు. 'అనలంకృతీ పునః క్వాపి' అని అలంకారాల భేదాలను విశదంగానే నిరూపించాడు. మమ్మటుని కావ్యహేతువుల, కావ్య ప్రయోజనాల వివేచన చాలా మాన్యయోగ్యంగా ఉన్నది. మమ్మటుని శబ్దశక్తుల వివరణ ప్రామాణికమైంది.

**ముగింపు:** దీనిని బట్టి అలంకారాలు ఎప్పుడు పుట్టాయి? అంటే ఖచ్చితంగా సమయాన్ని నిర్ణయించి చెప్పటం కష్టం. మానవుడు మాట్లాడటం నేర్చినప్పుడే ఏదో ఒక విధమైన అలంకారం పుట్టి ఉంటుంది. మానవుడు తాను చూసిన అనుభవించిన వస్తు భావాలను ఎదుటి వానికి స్పష్టం చేసి చెప్పేటప్పుడు, తాను ఏవిధంగా వస్తు భావాలను దర్శించాడో ఆ విధంగానే ఎదుటివానిచేత దర్శింపజేయాలనే కోరికతో తాను వర్ణించిన చెప్పే వస్తు భావాలను ఎదుటివానికి అతిపరిచితాలైన వస్తువులతో పోల్చి చెప్పి ఉంటాడు. ఆ పోలికను చెప్పటంతోటే అలంకారావిర్భావం జరిగి ఉంటుంది. ప్రపంచంలోని ప్రతి భాషలో ఏదో ఒక విధమైన | అలంకారం ఉంటుంది. గ్రంథస్థమైన అలంకారోదాహరణలు మనకు ఋగ్వేదంలోనే లభిస్తున్నాయి. ఆ తర్వాత బ్రాహ్మలు, ఉపనిషదాదుల్లో, పురాణాదుల్లో అలంకార సృష్టి ఉంది. సాహిత్యంలో ప్రచురంగా ||ప్రయోగింపబడే అలంకారాలను క్రమబద్ధం, శాస్త్ర బద్ధం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడి ఉండి ఉంటుంది. అప్పుడు ఉద్భవించినవే పైన చెప్పిన అలంకార గ్రంథాలు, వాటిని రచించిన గ్రంథకర్తలు అని చెప్పొచ్చు.

## ఉపయుక్త గ్రంథాలు/సంప్రదించవలసిన గ్రంథాలు:

1) కావ్యాలంకార సంగ్రహము - సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి
2) సాహిత్య సోపానములు దివాకర్ల వేంకటావధాని
3) సాహిత్య శిల్ప సమీక్ష-పింగళి లక్ష్మీకాంతం).
4) తెలుగు సాహిత్య విమర్శ- యస్.వి.రామారావు
5) ఆంధ్ర సాహిత్యములో విభిన్న ధోరణులు-కె.కె.రంగనాధాచార్యులు
6) నాట్యశాస్త్రం-పి.ఎస్.ఆర్. అప్పారావు,